కృష్ణశతకము

13522

శ్రీ

కృష్ణశతకము

గ్రంథకర్త:

గోమఠం రామానుజాచార్యులు,

Teacher, Edward High School, Ponnur.

First Edition 500 Copies.

Printed at the Vani Press, Bezwada.

All rights Reserved.

1922.

Price 0–2–0] [వెల ౦–౨–౦.

శ్రీ

కృష్ణశతకము.

గ్రంథకర్త:

గోమఠం రామానుజాచార్యులు,
Teacher, Edward High School, Ponnur.

First Edition 500 Copies.

Printed at the Vani Press, Bezwada.

Price 0—2—0.] 1922. [వెల ౦—౨—౦.

PREFACE.

It has been one of my long-cherised beliefs that few persons, whose lot is to wield the birch-rod, have either the mood or the time to apply themselves to *belles lettres.* Hence it is a happy discovery for me to learn that Mr. Gomatam Ramanujacharyulu is a gentleman of literary tastes and pursuits. His initial devotional offerings to the Telugu Muse are full of promise. The most recent of them styled "KRISTNA SATAKAM" is a didactic poem consisting of hundred verses. It shows that the young writer has mastered the technique of Telugu versification and wields a simple, vigorous and agreeable style rich in worldly wisdom and proverbial lore. The comparisons and ethical teachings contained in the poem are pleasantly familiar, essentially modern, and driven home to the reader with surprising vividness. I believe that, if the young author continues to serve the Telugu Muse, he will considerably enrich Telugu Literature and deserve the lasting gratitude of the Andhra public.

PONNUR, 20—8—1922. } Y. V. RAMANARAO, M. A.

శ్రీరస్తు.

కరముగ బద్యముకడఁ
జేకొని భవదీయనామ శీతామృతమున్
వాకొనియెద లోకమునఁ
బ్రాకటమైనట్టి యనుభవములం గృష్ణా॥

క॥ పద్యములలోన గంధము
హృద్యాంబగుఁ జదువ వినిన నెక్కసైవములం
దాద్యంత విరహితుండవు
సద్యశమీ యంగ నీవ చాలును కృష్ణా॥ 2

క॥ భంగము సజ్జనులకు జే
యంగా నీచుండు గాఱు లఱచుంగద; యూ
రంగల శునకము మొఱఁగన్
జంగమయుకు లోటదేమి జగతిం గృష్ణా॥ 3

క॥ చింతించి దోషములకుం
బంతమునం బద్యమొందు వ్రాయక యున్నే!
యెంతొ కుహూపులఁ గనునని
యెంతిం గవయుండె రూపహీనుఁడు కృష్ణా॥ 4

క॥ సిరిగల పుణ్యాత్మునకే
సరసత సమకూరు నన్ని సౌఖ్యమ్ములొగిన్
అరయ వడగండ్ల వానర
దరిద్రుని తలగడుగునకు తథ్యము కృష్ణా॥ 5

క॥ కలిమొద్దగు విద్యార్థిం
దలచిన ప్రశ్నలఁ, ప్రత్యుత్తరముఁ గలదే?
ధరఁ గొయ్యబొమ్మఁ జైకొని
పరిపరి గొట్టంగ నేమి? పలుకునె? కృష్ణా॥ 6

క॥ దొరతన మబ్బిన నీచపు
నరునకు కనుగానరాదు న్యాయం బుడుగున్
ధరఁ జేనుకు పెత్తన మిడ
శిరముం జెడగొఱుకు చెల్ల సిద్ధము కృష్ణా॥ 7

క॥ పరులాడు పలుకువిని ని
ష్కరుణామయుఁ డెపుడు వినఁడు స్వజనహితంబుల్
పొరుగింటి పుల్లకూరయె
కరమరుదుగ రుచి మఱింత గదరా కృష్ణా॥ 8

క॥ సన్నుతుఁడు మందలించిన
నెన్నఁడు దుష్కృతుని చేరు టిలనొప్పదు, పో
జన్నే గాడిద వెనుకకు
తన్నుఁగదా దున్నయను కతంబునఁ గృష్ణా॥ 9

క॥ ఒద్దిక గుటిలాధిపతికి
గద్దాదయ? పేదవాని గద్దించెదుగా
కిద్ధరను వాయసమునకు
ముద్దా? యలయెద్దుపుండు బొడుపమిఁ గృష్ణా॥ 10

క॥ పోరాని లోభి కడకున్
గారవముగ నేగి యట్టె కరముం జాచన్
దేరా రాళ్లొక పిడికెం
డీగా! దానమని చెప్పు నెంతయుఁ గృష్ణా॥ 11

క॥ ఒక్కనికిఁ గలిగెనని వే
ఱొక్కఁడు కనుమంటఁ ద్రుళ్లు టొక తెఱఁ గరయన్
అక్కన మాదన లందల
మెక్కంగ సరప్ప కుప్ప నెక్కుట కృష్ణా॥ 12

క॥ బంగారమున్న నరుఁ డే
లంగా రాజ్యములుగలవు లాలిత్యముగా
దొంగిలఁబోవ దరిద్రుఁడు
సంగలమే దొరకుఁగదర మహిలోఁ గృష్ణా॥ 13

క॥ నెరవేర్చఁ జెట్టి కార్యము
బరిపరి వాడంబరములు పల్కున రుఁ డిలన్
మొఱఁగెడు శునక మొకప్పుడుఁ
గఱవదురా నిక్కమిది జగంబునఁ గృష్ణా॥ 14

క॥ దుడ్డు గలవాఁ డనుచు నే
యెడ్డెను సతతంబు గొలిచి యెల్లఁ ద్యజింపన్
బుడ్డను నమ్మిక యేటిఁ
బడ్డపగిది యగును గాదె వసుధం గృష్ణా॥ 15

క॥ దొరకె నని ముకున నోటం
గఱచుకొని భక్షింప నేమి గర్భాత్ముఁ డిలన్
దొరసొమ్ము దినఁగ సరియా
హరియించుకొనంగ వలదె? యటుపైఁ గృష్ణా॥ 16

క॥ తనవారి తప్పెఱుంగక
కనలుచుఁ బరువాడ నేల గాఠిన్యముగా
యన నేమిటి కగసాలిని
మనబంగరు మంచి దైన మానుగఁ గృష్ణా॥ 17

క॥ ఇమ్ముగఁ బెను లోభులతో
నెమ్మదిగా మెలఁగ నేల? నెయ్య మదేలా?
కుమ్మరి పురు వందురుగా
యిమ్మహి వృశ్చికము గుట్టకేగినఁ గృష్ణా॥ 18

క॥ తుందుడుకు దుష్టుఁ డొనరుచు
మందునిగని మందలించ మఱి క్రిందువడున్
అందిన జుట్టుం బట్టుక
యందని తఱి గాళ్ళు బట్టు టారయఁ గృష్ణా॥ 19

క॥ క్రూరుడు కార్యావసరం
బారసి హితుఁడై మెలంగఁ బాటింపుదురే?
యేఱు దాటఁగఁ దెప్పను
భార మనుచు దగులఁ బెట్టు వాఁడగుఁ గృష్ణా! 20

క॥ కూలమి చెడ నన్నరుతో
మాటాడమి చాలుఁజాలు మర్యాద యగున్
గోటికిఁ గానున్న పని క
దేటికి గొడ్డలిని బూన రెవ్వరు కృష్ణా॥ 21

క॥ జాల యయి ఖలుని నొకని
మేలు దలఁచి పెద్దఁజేయ మేదిని ఫలమే!
లాలించి పాము పిల్లం
బాలిడి పెంచిన విషంబు వదలునె? కృష్ణా॥ 22

క॥ ఉరుతర కార్యం బొనరుపఁ
బరుగిడు సరసానుభవముఁ బడయని పురుషుం
డరయంగఁ బిల్లకాకే
మెఱుఁగుర యుండేలు దెబ్బ యిలలోఁ గృష్ణా॥ 23

క॥ అవినీతి కార్యములకుం
దవిలి తగునంచుఁ దిరుగు దర్ప మదేలా
తవుడున్ మెసవుచుసిగ్గఱి
యవురా! వయ్యార మేటికారయఁ గృష్ణా॥ 24

క॥ మేలోపమి సాక్షులురు
నాలాయముగా గుతంత్ర పరులగుదురుగా
యాలున్ తేగలు గలుగఁగ
నేలా గుంజలకు నాశ్వా లింతగఁ గృష్ణా! 25

క॥ విగుణాంబు మఱియరండకు
తగుఁగా కీల విశువఁబోదు ధర్మ మదేలా
బిగియింప వెసురు బద్దల
నగునే సరి కుక్కతోక యరయుము కృష్ణా! 26

క॥ కొందఱి నల్పులఁ జేరిచి
యందముగా బెద్ద జేయు టపయశ మగుఁగా
యందలమున శునకంబును
బొందుగఁ గూర్చుండబెట్టఁ బోలునె కృష్ణా 27

క॥ ఆరయఁ గార్యోపాయము
నేరని నరుఁడట్టి పెద్దనీతులు పలుకున్
ఆఱుపులు మొందుగదరా
క్షీర మొసఁగలేని గోవు చెంతం గృష్ణా॥ 28

క॥ మురిపెముల బిల్వఁగ వ్రతు
గుఱియయి నమ్మంగ వలదు కోమలి పలుకుల్
గరినిచ్చి యంకుశం బిడు
గరితలుగారయ్య యీ జగంబునఁ గృష్ణా॥ 29

క॥ అసమాన సతీ తిలకము
నొసటన్ సడి గూర్చు నా మనో విభుఁ డరయుం
బసగల మాణిక్యంబును
మసిపాతం గట్టు వెఱ్ఱి మానిసి కృష్ణా॥ 30

క॥ కోచ సతిపైన గోపం
బాచక తల్లిఁగని పీచ మడచుట యెల్లం
ద్రాచు పయిన్నలిగి మదిన్
సైచక దుందుభముఁ జంపు చందము కృష్ణా॥ 31

క॥ సరివాఁడ ననుచు మూఢుఁడు
వరపండిత బృందమందు బలుకాడినచో
ధర గుడిచి కూరుచుండక
కొఱవిఁ గొనుచు శిరము గోకు కొనుటయె కృష్ణా॥ 32

క॥ కొఱపనికొయ్య కతంబున
నరమరికలు దీర గలవె? యలజడి యగుఁగా
పరికింప గొడ్డు రాలే
మొఱుఁగు నయా! బిడ్డకు ప్రోకించుక కృష్ణా॥ 33

క॥ సమ్మతియు గౌరవ మ్మొగి
వమ్మగు తఱినట్టి చోట వసియించినఁ బూ
లమ్మిన నగరమ్మున శు
ష్కమ్ముల నమ్ముటకు సాటి గదరా కృష్ణా॥ 34

క॥ క్రూరునితో నీచునితో
గారవముగఁ జెల్మి గోరఁగా దగదు గదా
నోరొగి మాటాడు నొసల్
నేరుపుతో వెక్కిరించు నిక్కము కృష్ణా॥ 35

క॥ పరమ కుటిలాత్ముఁ డొక్కఁడు
వరతరుణిని దెచ్చియుట్టె పరిణయ మయినన్
బరికింపఁ గాకి ముక్కున
సురుచిరముగ దొండపండు చొప్పగుఁ గృష్ణా॥ 36

క॥ కలవాని యెడ్డె యాఁడుది
సలలితధీమతియు సుజనసంస్తవ్య యహా!
యల వెఱ్ఱివాని పడతుక
తలప వదినె వాడకెల్లఁ దథ్యము కృష్ణా॥ 37

క॥ దట్టుఁడు కాఁడని నెత్తిన్
మొట్టి ధనం బెల్లఁ ద్రోచి పుచ్చుట శుభమే
కట్టా! మంచి దినంబని
పట్టపగలు కన్నమా? సెబాసుర! కృష్ణా॥ 38

॥క మేదకుఁడై చను వీయం
గాఁదలఁచినఁ జంకకెక్కుఁ గామిని తొలుతన్
సూదియయి వచ్చి తోడ్తో
నే దబ్బనమౌచుఁ దేలు తెలుఁగవ? కృష్ణా॥ 39

క॥ పిసినారి నెంత వేడిన
గసరుట గాకెట్టి కరుణ గలుగను జగతిం
బొసగునె జవ్వన మవ్వకు
ముసలయ్యకు పండ్లు పుట్టఁ బోవునె? కృష్ణా॥ 40

క॥ ఇలపై నదృష్ట హీనుఁడు
గొలిచిన నే ఘనునినైనఁ గూటికి గఱవౌ
నలువ కరుణ రా నడచిన
గలహంసకు తిండి తూటికాడలె! కృష్ణా॥ 41

క॥ కొక్కోక మెల్లఁ జదివియు
జక్కని కాంతాలలామ సాధింపనిచో
మక్కువగ మల్లెఁ బోటన్
నిక్కువముగ నుల్లిపూల నెమకుట కృష్ణా। 42

క॥ తుఱువలు సుశీలు నొక్కని
దలవంపుగ నిందబెట్ట దాన శుభంబే?
యిల నీరు పల్ల మెఱుఁగుం
గలనిజమా దైవ మెఱుఁగుఁ గదరా కృష్ణా॥ 43

క॥ పసలేని యెద్దె పడతికి
రసి కుండిడు బుగ్గముద్దు రాణించునయా?
కసిమసగు పైత్య రోగికి
విసమౌఁగా పంచదార వినరా! కృష్ణా॥ 44

క॥ పాలకుని ప్రోల నొక దు
శ్శీలుఁడు కట్టువడి యేమి చెప్పఁదొడంగుం?
దాళద్రుమంబు నెక్కతి
వేలా? యన దూడ గడ్డికే యనుఁ గృష్ణా॥ 45

క॥ కలవాని తోడ మఱియున్
బలవంతునితో విరోధి భావము బోరా
బలఁ బ్రాణ మున్న జాలున్
బలుసాకుం దినుచు బ్రదుక వచ్చుం గృష్ణా॥ 46

క॥ లోకమున మూఢుఁ డధముని
మేకొని పూజించు ఘనుని మెచ్చునె? యకటా!
సూకరము బురద మెచ్చుం
గాకా పన్నీరు మెచ్చ గలుగునె? కృష్ణా॥ 47

క॥ తెప్పలుగ దియ్యపలుకులఁ
గుప్పిన ఫలమేమి క్రియలు గుంటువడంగా
నప్పనము శివున కొడలుం
జెప్పలపయిఁ జిత్తముంచు చెయిదము కృష్ణా॥ 48

క॥ ఎంచిన లోకులు జాయం
గొంచించి నిజంబు గనక కూలార్తు రొకో
మంచుల శ్రమ బడలే కా
కొంచుక చిప్పించుటగాదె యింటికి గృష్ణా॥ 49

క॥ చెప్పనగు హితము నయమునఁ
గొప్పగ గ్రుడ్డుఱుము లెక్కఁ గొనఁ డెవ్వఁ డిలన్
కుప్పతిలు తాటియాకుల
చప్పుళ్లకు భీతిపడునె శశకము కృష్ణా॥ 50

క॥ భూతలమున భోగములకు
చేతంగల ధనము నెల్లఁ జెల్లింతు రొకో
నూతం బిడ్డను గూలిచి
గోతుం గనునెవఁడు ధాత్రిలోపలఁ గృష్ణా। 51

క। పుడమిం బురాణచయముల్
గడు నేరిచి చిత్తశుద్ధి కఱవగుతఱి న
ట్టడవిం గాసిన వెన్నెల
యడుసుంబడు నాజ్యమా నయారే! కృష్ణా॥ 52

క॥ అరయంగఁ గుత్సితాత్ముఁడు
పెరతప్పుల నెన్ను చుండుఁ బెద్దగ నెపుడున్
గురువింద క్రింది నలుపే
మెఱుఁగున్ గర్వించు గాక నెంతయుఁ గృష్ణా॥ 53

క॥ కలుషాత్ము నొకనిఁ జేరిచి
కలసిమెలఁగి పొమ్మనంగఁ గదలునె యటుపై
వెలిద్రోయ నరటి తడపని
యుల మిన్నా గగుచు గఱచు టెఱుఁగవ? కృష్ణా॥ 54

క॥ బంధుగులని మఱియుచు ని
బ్బందులతఱి నండఁగొఱకు, పలు కాపనిచో
నందనిమ్రాని ఫలమ్ముల
కుం దన యుబ్బులను జూచి కుందుట కృష్ణా॥ 55

క॥ పరు వేడ నేల యని ను
ప్కరుణామయుఁ బ్రొక్కి మేలు గని చేయఁడుగా
కొఱగాని యమ్మ పెట్టదు
సరిగా, యడుగుకొననిదె జగతిం గృష్ణా॥ 56

క॥ అను వెఱుఁగు నరున కీభువి
సనఘాత్ముని చెల్మి శ్రేయ మటు చేయునిచో
హనుమాన్ గుఱించి యగ్గకి
బెను సమ్మెటపోటులబ్బె వెడగా గృష్ణా॥ 57

క॥ తలపన్ శక్తివిహీనుసిఁ
గొలిచియు సత్కార్యసిద్ధి గోరుటయెల్లన్
అలకుక్క శోకఁ దైకొని
పులసరి గోదాప రీద బోవుట కృష్ణా॥ 58

క॥ అనిశంబు కొండెకాఁడౌ కఁ
డనఘుని గని తూలనాడు నంతనె కొమవా
శునకంబు మొఱంగంగ రి
చనదా? తనదారి వెంటఁ జల్లగఁ గృష్ణా॥ 59

క॥ గాయకపు నరుని చెలువముల్
హేయములగు సుగుణుఁడైన నెంతగ విలదా
నాయామతాళి వృక్ష
చ్ఛాయం బాల్గాంచనేమి? సారా కృష్ణా॥ 60

క॥ బంగరు గట్టిక్కినచో
శృంగారము లేదదృష్ట హీనునకు వృథా
సంగతి క్షీరాబ్ధిం గల
కొంగకు దొరకెడివి నత్తగుల్లలె కృష్ణా॥ 61

క॥ తెవులవలెఁ దనకుఁ బ్రాప్తిని
నవురా! వ్యసనంబుగూడ దన్యుల సిరికై
యువలీల సాహో చేలిన
భువి జేగంబులకు గుట్టుపోగులె! కృష్ణా॥ 62

క॥ మహి న్యాయాన్యాయంబులు
గ్రహియించక తోచినట్లుగా నెప్పునటల్
మహిషిన్ సరసను నిముకొని
యహహా! చెరప్పు కొమ్ములారసి కృష్ణా॥ 63

క॥ తినకుగల గావంబున
జనవలెఁ గా కెచటలేని చతురిమ యేలా
తిన గూడమరని తరుణ
మ్మున సంపగినూనె మీసములకుం గృష్ణా! 64

క॥ అంగనయని కడు జనపీ
యంగ వలదు తప్పుపట్ల నారయవలయున్
వంగనిది మొలక యప్పుడు
వంగునె? ప్రాకైన తఱిని వసుధం గృష్ణా॥ 65

క॥ కులమునకు వన్నెనిడు స్త్రీ
తిలకంబొక్కర్తె చాలు దిమ్మరు లేలా?
వెలగల నీలము చాలదె
యిలపైఁగల ఱాలు తట్టెడేటికి కృష్ణా॥ 66

క॥ బుద్ధికలిగి సద్విషయము
పెద్దలకడ నేర్వవలయు బింకము పోరా
దెద్దునకు లేని బెద రిలఁ
గద్దా? గానుగ కొకింత గనరా కృష్ణా॥ 67

క॥ ధారుణి సత్కార్యం బీ
డేఱుపఁగా ముందునడచు టీకుగఁ గ్రూరుం
డూరం బరిణయు మయినన్
దోరంబుగ శునకమునకు తొందర కృష్ణా॥ 68

క॥ అచ్చెరువుగఁ బరధనమున్
ప్రుచ్చిలి సత్రములు గట్టబూనుట యెల్లన్
అచ్చలము గోవుఁ గూలిచి
ముచ్చెల దానం బొసంగు పుణ్యము కృష్ణా॥ 69

క॥ కనిమోహము మోహాముం గొని
చనినన్ రోవెలదిఁ గవయ సార మరయుదే
నును పై కనఁబడు దూరపు
గనుమ లనెడు నుడువు కల్లగాదుర కృష్ణా॥ 70

క॥ ఇసుపురు గలహించెడు తఱిఁ
దిరముగ నాకే పెద్దనుచు దిద్ద జనదుగా
కఱపు మన గప్ప కాగ్రహ
మురపించను మన్న నురగ చెప్పుదు కృష్ణా॥ 71

క॥ బత్తివి బ్రేమన్ భయమున
నెత్తఱినిం బొగరుపోతు నే మనరు గదా
మొత్తని వానిం జూచిన
మొత్తగ నెవ్వారికైన మురుపగుఁ గృష్ణా॥ 72

క॥ బుద్ధిగఱపు సద్విజుఁడే
గ్రుద్దిన నేమయ్యె? మేలు గూర్పఁడే! కడుపుల్
బ్రద్దలవ నుఱుము మేఘం
దుద్ధతి నమృతం బొసంగ నోపఁడె కృష్ణా. 73

క॥ పదిలముగఁగప్పి పుచ్చిన
విదితంబగుఁ గలనిజంబు విశ్వంభరలోఁ
విడియ నగపడని శశియా
తదియం గనఁబడుఁ దనంత తానే కృష్ణా. 74

క॥ అరినయిన హితుని నయినన్
సిరి లేదని తూలనాడఁ జెల్ల దెవరికిన్
నిరుపేదయైనఁ గూటికి
నరయం గులమునకుఁ జేద యగునే! కృష్ణా.

క॥ జడుఁడైన సుగుణుఁ డైనన్
గడకున్ మృత్యువుకుఁ జిక్కు గర్వ మదేలా?
కడవంత గుమ్మ డేనియు
వెడ జిక్కక యున్నె? కత్తి పీటకు గృష్ణా. 76

క॥ అతికోపానలమున స
మ్మతిచెడి బెదరించినంత మాత్రన లోటా?
ప్రతిదినముఁ జచ్చువానికి
వెతజెందెడు వాఁ డెవండు వినురా కృష్ణా. 77

క॥ ఆడిన పలుకుల నిజముం
జూడక కార్యంబు చక్క జూచు నరుఁ డిలన్
బోఁడిమి దున్నినిన దన
దూడం గొట్టాన గట్టు తుజుగాఁ గృష్ణా. 78

క॥ కలనిజ మెఱింగి మెలఁగక
వలె దాయల మేలిపల్కు పాటిల్ల దయా!
తలయెంత బోడియైనం
దలఁపులు గన బోదులా యథావిధి గృష్ణా! 79

క॥ కనుఁగొనక కష్టసుఖములు
పనులందున సిద్ధిఁబొంద బరుగు లిడుట యా
పనిపోక తలఁచి నవ్వఁడె
యొనరించుట తాతపెండ్లి యుర్విం గృష్ణా. 80

క॥ అరయ నసమర్థుఁ డొకఁడు
సిరులం దుల దూఁగ నేమి సిద్ధించు నయా?
చిరకాల మున్న వాయస
మిరవుగ నే కార్యమాను? ఇద్ధరఁ గృష్ణా. 81

క॥ తఱినెఱిఁగి కార్య మొందు
న్నెఱవేర్చని మనుజుఁ డొకఁడు నెగడఁ గలండే?
కరమర్ధరాత్రి మద్దెల
దరువులుగా యట్టివాని తలఁపులు కృష్ణా. 82

క॥ నమ్మఁగు తంత్రుడు జేరిన
జెడబోదని తనకొకింత, చెప్పఁ గుయుక్తుల్
గుడిలోని గంట పోయిన
నమ్మం గల నంబి కేమి నష్టము కృష్ణా. 83

క॥ విమతియగు శత్రు నొకతెన్
గ్రమశిక్షులఁ జక్క జేయఁ గలదే సుగుణం
బమరించి బొగ్గుఁ బాలం
జెమరిన మలినంబు సమయఁ జాలునె? కృష్ణా. 84

క॥ ధరలోన గొండెకాఁడే
మరణించిన వ్యసనమంద మనుజుల కేలా?
అరి కొంకనక్క చచ్చిన
తఱి, గొఱ్ఱెలకేల యశ్రుధారలు కృష్ణా॥ 85

క. కరుణా విహీను నొక్కని
దరిజేరి సహాయమంద దలఁచిన ఫలమే?
దొరకెనని గొడ్డుటావుం
బరికించిన పాలు జేప వచ్చునె కృష్ణా. 86

క॥ కులకాంత వీడి యొక్కట
వెలకాంతల వెంటఁ దిరుగు వెఱ్ఱిని దలఁపం
గలపంట చేను వదలుక
నిలఁ బరిగెల నేరికొనెడు హీనుఁడు కృష్ణా. 87

క॥ ఎన్నండొక పని జేయక
మిన్నక కూర్చుండినీటు మేపెడు నరునిన్
దున్నఁగ దూడలలో జత
యెన్నదగుం దిండిలోన నెద్దుగ కృష్ణా. 88

క॥ పదుగురిని దూలనాడక
సదమలమతి గార్యసిద్ధి సాధింపవలెన్
బాదుగుం గోసుక పాల్దా
వుదురే యేమనుజులైనఁ బుడమిం గృష్ణా॥ 89

క॥ నేరిచి విద్యాబుద్ధులు
గారవమునఁ జూడకునికి గన్నజననినే
యూరు నెలలు సాకె మొనరిచి
పోరుటయే మూలనున్న ముసలితో కృష్ణా॥ 90

క॥ దిట్టలు కార్యపు బట్టున
బొట్టను బట్టింతు రెంతొ పూర్ణముగాఁగన్
బుట్టలు చిరుగుని మేకుల్
నెట్టినఁ గోటానకోట్లు వినురా కృష్ణా॥ 91

క॥ కలయంతలోన గడపక
పలుపోకలఁ బోయి యప్పపాలగు పురుషుం
డల నెట్టిసేరు లింగము
తలప సహాసేరు భాతి దనరుం కృష్ణా॥ 92

క॥ పెక్కులు గల పిజగతిం
జెక్కులు సాధింపవలయు జిడిముడి పడరా
దొక్కట దగ్గర నూడెదు
ముక్కుందునే? తుమ్ముకట్ల బుడమిం కృష్ణా॥ 93

క॥ వైరముగొని పలుమాఱులు
బీరమ్ములు పలుకు బంధుపీడన మేలా?
నారం బోసినవాఁడే
నీరుం బోయంగలేడె నెక్కాని కృష్ణా॥ 94

క॥ దురితపు కార్య విధుండే
సరణిన్ సత్కార్యమధుర సారమెఱుంగున్
ధరఁజెప్పఁగొఱకు శునకం
బెఱుఁగున చెఱుకుగల తీపి యిమ్ముగ గృష్ణా॥ 95

క॥ చదువెంత యున్న నేమిర
కుదుటబడమి సుగుణమొందు కూళయగుంగా
పదపడి మేలగుఁ గదరా
చదువుకొనినవానికంటెఁ జాకలి కృష్ణా॥ 96

క॥ ధరఁ గొమ్మ దిమ్మరయినన్
వరియించున్ దిమ్మరులను వలచున సరసున్
అరయంగ గోమయంబున
బరగుపురుగు బెల్ల మెఱుఁగ వశమే కృష్ణా॥ 97

క॥ ఒద్దిక బుద్ధివిహీనుని
దిద్దిన నేనాటికైనఁ దెలివియు గద్దా
శుద్ధముగ నెలుక తోలున్
రుద్దిన దెలుపేలవచ్చు నుడువుర కృష్ణా॥ 98

క॥ పూవిలుతుఁడైన నాథుఁడు
పోవిడునే? సహజగుణము పుంశ్చలి యకటా
కావరపుటెముకఁ గనినం
బోనదె పాల్లాపురుకక్క బుడిబుడి గృష్ణా॥ 99

క॥ బలవంతుఁ డయిన నేమయ!
నిలువన్ మేల్గాదు శత్రునీకాయ్యమునం
దలయేటి గట్టుమ్రానుకు
చలనంబు గదా సదా విచార్యము కృష్ణా. 100

క॥ వేడఁగవలె నిను మఱి కాని
యీడఁగవలె మీద భాగ్య మందఁగ వలెగా
కేడువమి జనని బిడ్డం
జూడదు పాలీను నిజము సుమ్మిది కృష్ణా॥ 101

సంపూర్ణము.

పరభృద్విషాదము

By

G. RAMANUJACHARYULU.

ఉత్పలమాలిక (చాటువు)

గాన రసాంబుధిన్ మునిఁగి గాఢతరంబగు వింటిదెబ్బకుం
బ్రాణము బాసి యీకలి ప్రపంచమునన్ సెలవొంది ముచ్చటల్
బో నియమించి లోభియగు బోయనికిం దను వప్పగించి మే
లైన జగానకేఁగితి వయారె! శుభప్రద మాయొఁగోకిలా!
గానసుధానిధిన్ జన సికాయముకున్ వెలిబుచ్చు గీతలె
న్నేనియుబాడ మాదృశకవీశులకాయెను గష్టకాల మా
హా! నినుపోవఁజూచి రిపు లంద ఱిలం దలలెత్తసాగి రో
మానికమా! మఱెవ్వ రెలమావి చిగుళ్లను మెక్కువారిలన్
హానిదలంచ వెవ్వరికి హాస్యము లైన స్వరంబు దప్పవెం
డేనియు మానవోత్తములకేదరి జూపితి? నీదుగాన సం
ధానముకై తపించెదరు; దైవ కృపాపరిపాక మొప్ప సం
తానముగంటి వింతకడు ధన్యము సంతసమాయెనద్ది యో
మానవతీలలామ! యొక మ్రానికడంగడు గూరుచుండి కో
కో నినదం బొనర్చి బుధకుంజర మానసముల్ హరించి, స
న్మానముగాఁగఁ బాంధుల శ్రమంబెడ బాపుచు నెల్లరిన్ సుఖా
సీనులమందహాసులఁగ జేయుట నీదగు బిడ్డసొమ్మిఁకన్.

13522

13522